GIC HOUSING FINANCE LTD.

# జిఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఫెయిర్ లెండింగ్ ప్రాక్టీస్ యొక్క విధానం - రుణ ఖాతాలలో "జరిమానా ఛార్జీలు"

**డాక్యుమెంట్ వెర్షన్ యొక్క చరిత్ర**

| సీరియల్ నంబర్ | తయారు చేసిన వారు | ఆమోదించిన వారు | ఆమోదించబడిన తేదీ | వెర్షన్ నంబర్ |
|---|---|---|---|---|
| 1 | క్రెడిట్ డిపార్ట్మెంట్ | బోర్డ్ | 03.11.2023 | V.1.0 |

[Date]

ఫెయిర్ లెండింగ్ ప్రాక్టీస్ యొక్క విధానం – **జరిమానా ఛార్జీలు ఆగస్టు 2023**

**విషయ సూచిక**


1. నేపథ్యం ....................................................................................................................3

2. నిర్వచనం ....................................................................................................................3

3. జరిమానా వడ్డీ / ఆలస్య చెల్లింపు ఛార్జీలు విధించడం కోసం ఆర్‌బిఐ చే ఇవ్వబడిన సూచనలు ......................3

4. జరిమానా ఛార్జీలు/ఆలస్య చెల్లింపు ఛార్జీలు విధించడం కోసం కంపెనీ అనుసరించాల్సిన విధానం... .................4


[Date]

**జిఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**ఫెయిర్ లెండింగ్ ప్రాక్టీస్ యొక్క విధానం – జరిమానా ఛార్జీలు ఆగస్టు 2023**

1. **నేపథ్యం**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తన సర్క్యులర్ ఆర్‌బిఐ/2023-24/53 డిఒఆర్.ఎంసిఎస్.ఆర్‌ఇసి. 28/01.01.001/2023- తేదీ 24 ఆగస్టు 18, 2023 ద్వారా, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ ("ఎన్‌బిఎఫ్‌సి") రుణ ఖాతాలకు జరిమానా ఛార్జీలు విధించేందుకు "బోర్డు ఆమోదించిన పాలసీ"ని రూపొందించడానికి కంపెనీల బోర్డులకు తెలియ పరిచింది.

వారి సర్క్యులర్ ప్రకారం, అనేక రెగ్యులేటెడ్ ఎంటిటీ (ఆర్‌ఇ)లు అట్టి రుణ సదుపాయాలు మంజూరు చేయబడ్డ కస్టమర్లు రుణ ఒప్పందం యొక్క మెటీరియల్ నిబంధనలు మరియు షరతులకు డిఫాల్ట్‌లు / పాటించని పక్షంలో, వర్తించే వడ్డీ రేట్లకు మించి జరిమానా రేట్లను అమలు చేస్తాయని ఆర్‌బిఐ చే గమనించబడింది.

వారి పరిశీలన ప్రకారం అపరాధ వడ్డీ/ఛార్జీలు విధించడంలో గల ఉద్దేశం తప్పనిసరిగా క్రెడిట్ క్రమశిక్షణను పెంపొందించడమే గాని అటువంటి ఛార్జీలు విధించడం అనేది ఒప్పందం చేసుకున్న వడ్డీ రేటు కంటే ఎక్కువ ఆదాయాన్ని సంపాదించేందుకు సాధనంగా ఉపయోగించుకోవడానికి మాత్రం కాదు. జరిమానా వడ్డీ/ఛార్జీల విధింపుకు సంబంధించి ఆర్‌ఇ ల మధ్య భిన్నమైన పద్ధతులు ఉన్నందువల్ల అవి కస్టమర్ నుండి ఫిర్యాదులు మరియు వివాదాలకు దారితీస్తున్నాయని పర్యవేక్షక సమీక్షలు సూచించాయి.

**2. నిర్వచనం:**

(a) ఇఎంఐ: నెలవారీ సమాన వాయిదా

(b) పిఇఎంఐ: నెలవారీ సమాన వడ్డీ.

**3. జరిమానా ఛార్జీలను విధించడానికి సూచనలు**

**తేదీ జనవరి 01 2024 నుండి అమలులోకి వచ్చే అన్ని తాజా రుణాల కోసం దరఖాస్తు చేసుకునే రుణ ఖాతాలకు** “జరిమానా ఛార్జీల విధింపు” గురించి వారిచే నియంత్రించబడే నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలతో సహా అన్ని నమోదిత సంస్థలకు ఆర్‌బిఐ సూచనలను జారీ చేసింది. **ఇప్పటికే ఉన్న రుణాల కోసం, తదుపరి సమీక్షలో గాని లేదా ప్రభావవంతమైన తేదీ (అంటే జనవరి 1, 2024) నుండి 6 నెలలలోపు ఏది ముందుగా ఉంటే అది అమలులోకి వస్తుంది.**

ఆర్‌బిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా, జిఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (జిఐసిహెచ్ఎఫ్ఎల్) (“కంపెనీ” ) ద్వారా కింది అంతర్గత మార్గదర్శక సూత్రం మరియు విధించబడే జరిమానా ఛార్జ్ నమూనాను రూపొందించింది. ఈ విధానాన్ని ఎప్పుడూ కూడా ఆర్‌బిఐ యొక్క మార్గదర్శకాలు, ఆదేశాలు, సర్క్యులర్‌లు మరియు సూచనలతో కలిపి చదవాలి. అటువంటి అభ్యాసం ఆర్‌బిఐ యొక్క మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉండడనంత వరకు లేదా ఉల్లంఘించబడనంత వరకు కంపెనీ ఉత్తమ పరిశ్రమ పద్ధతులను వర్తింపజేస్తుంది.

"జరిమానా ఛార్జీలు" యొక్క లెక్కింపు ప్రస్తుత పరిశ్రమ ప్రమాణాలు మరియు అభ్యాసాల ప్రకారం ఉంటుంది. "జరిమానా ఛార్జీలు" యొక్క రేటు నమూనా, క్రెడిట్ ఖాతాల శాఖాధిపతులచే ఎప్పటికప్పుడు సమీక్షించబడాలి మరియు ఏడాదికి కనీసం ఒక్క సారయినా బోర్డుకు తగిన సిఫార్సులతో సమర్పించాలి.

**4. "జరిమానా ఛార్జీల" విధింపు కోసం కంపెనీ విధానం క్రింది విధంగా ఉంటుంది:**

"జరిమానా ఛార్జీలు" / ఆలస్య చెల్లింపు ఛార్జీలు

(a) సాధారణ వడ్డీతో పాటు, ఏదైనా బకాయిలను చెల్లించడంలో ఏదైనా ఆలస్యం లేదా డిఫాల్ట్‌కు మరియు కస్టమర్‌లు రుణ ఒప్పందం యొక్క మెటీరియల్ నిబంధనలు మరియు షరతులను పాటించనందుకు కంపెనీ "జరిమానా ఛార్జీలు" /ఆలస్య చెల్లింపు ఛార్జీలను సేకరించవచ్చు. కంపెనీ అందించే వివిధ ఉత్పత్తులు లేదా సౌకర్యాల కోసం ఈ "జరిమానా ఛార్జీలు" అన్ని ఉత్పత్తులకు సమానంగా ఉంటాయి.

(b) ఆలస్యం అయిన బకాయి ఉన్న ఇఎంఐ/పిఇఎంఐ (నెలవారీ సమాన వాయిదా/నెలవారీ సమాన వడ్డీ) విషయంలో ప్రస్తుత అభ్యాసం వలెనే "జరిమానా ఛార్జీలు" 1.25% నెలకు లేదా 15% సంవత్సరానికి ఉంటాయి.

(c) ప్రతీ రుణ ఖాతాలోను ఇఎంఐ/పిఇఎంఐ (నెలవారీ వాయిదా/నెలవారీ సమాన వడ్డీ) ప్రతి నెలా మొదటి తేదీన చెల్లించవలసి ఉంటుంది మరియు ఇఎంఐ/పిఇఎంఐ నెలాఖరులోపు కస్టమర్ ద్వారా చెల్లించబడాల్సి ఉంటుంది. ఇఎంఐ/పిఇఎంఐ కస్టమర్‌చే అదే నెల ముగిసే లోపుగా చెల్లించబడాలి. నెలాఖరు దాటిన తరవాత చెల్లించబడడం వల్ల జరిగిన ఏదైనా ఆలస్యానికి, ఖాతాదారుడు చెల్లింపు చేసిన/క్లియర్ చేసిన తేదీ నాటికి బకాయి ఉన్న ఇఎంఐ/పిఇఎంఐ పై 1.25% నెలకు లేదా 15% సంవత్సరానికి చొప్పున అదనపు "జరిమానా ఛార్జీలు" చెల్లించవలసి ఉంటుంది.

(d) ఆలస్యమైన ప్రతి ఇఎంఐ/పిఇఎంఐ కోసం "జరిమానా ఛార్జీలు" ప్రధాన వడ్డీతో క్యాపిటలైజ్ చేయబడవు మరియు ఇవి పై రేటు ప్రకారం ఖాతాదారుడు చెల్లించాలి. ఖాతాదారుడు ఆ నెలలో చెల్లించాల్సి ఉన్న ఇఎంఐ/పిఇఎంఐ (నెలవారీ వాయిదా/నెలవారీ సమాన వడ్డీ)తో కలిపి ఇట్టి బకాయి ఉన్న 1.25% అదనపు "జరిమానా" కూడా చెల్లించాలి.

(e) "జరిమానా ఛార్జీలు" చెల్లించవలసిన ప్రధాన వడ్డీతో కలిపి కాంపౌండ్ చేయబడవు మరియు కస్టమర్ చెల్లింపు చేసినప్పుడు/క్లియర్ చేసినప్పుడు, బకాయి ఉన్న ఇఎంఐ/పిఇఎంఐ (నెలవారీ వాయిదా/నెలవారీ సమాన వడ్డీ)తో పాటు ఇవి విడిగా సేకరించబడతాయి.

(f) కస్టమర్లచే చేయబడిన ఇఎంఐ/పిఇఎంఐ (నెలవారీ వాయిదా/నెలవారీ సమాన వడ్డీ) చెల్లింపులో డిఫాల్ట్ లేదా ఆలస్యం కోసం కస్టమర్‌కు పంపిన అన్ని సమాచారాలు మరియు ఎస్ఎంఎస్, మెయిలర్‌ల ద్వారా కస్టమర్‌లు రుణ ఒప్పందం యొక్క మెటీరియల్ నిబంధనలు మరియు షరతులను పాటించనందుకు వాట్సాప్ లేదా టెలికాల్ ద్వారా ఖతాదారునికి అందజేయబడతాయి. ఇందులో కస్టమర్ క్లియర్ చేయని మరియు రుణ ఒప్పందంలోని మెటీరియల్ నిబంధనలు మరియు షరతులకు అనుగుణంగా లేని బకాయి ఉన్న ఇఎంఐ/పిఇఎంఐ (నెలవారీ వాయిదా/నెలవారీ సమాన వడ్డీ) కోసం చెల్లించాల్సిన అదనపు "జరిమానా ఛార్జీలు" స్పష్టంగా పేర్కొనబడతాయి.

(g) రుణం యొక్క మంజూరు సమయంలో ఇవ్వబడే "ఆఫర్ లెటర్"లో కూడా ఈ "జరిమానా ఛార్జీలు" మరియు మా "రుణ ఒప్పందం" గురించి తెలియజేయబడతాయి మరియు దీని కోసం ఆఫర్ యొక్క "నిబంధనలు మరియు షరతుల అంగీకారం" రికార్డులో ఉంచబడుతుంది.

(h) మరింత పారదర్శకత కోసం మరియు భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు లేదా మనోవేదన రాకుండా నివారించడం కోసం ప్రాసెసింగ్ ఫీజులు, డాక్యుమెంటేషన్ ఛార్జీలు, సిఇఆర్ఎస్ఎఐ ఛార్జీలు మొదలైన ఇతర ఛార్జీలతో పాటు రుణ దరఖాస్తుకు వర్తించే ఛార్జీల క్రింద వర్తించే "జరిమానా ఛార్జీలు" కంపెనీ వెబ్‌సైట్‌లో కూడా ప్రదర్శించబడతాయి మరియు చేర్చబడతాయి.

**************************************************